

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం । 31 । ఆగస్టు । 2023 । పేజీలు : 10


## అన్నాచెల్లెళ్ల అనురాగ బంధానికి ప్రతీక రాఖీ

### మంత్రి పువ్వాడ రక్షాబంధన్ శుభాకాంక్షలు



**ఖమ్మం, ఆగస్టు 30(మనం బ్యూరో) :** తోడబుట్టిన అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీల పండుగ తెలియజేస్తుందని వెల్లడించారు.భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని, రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని అన్నారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెల్లు ఆకాంక్షిస్తారని వివరించారు. మానవ సంబంధాలను, కుటుంబ అనుబంధాలను మరింతగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఅర్ నాయకత్వంలో కార్యాచరణ కొనసాగుతున్నదన్నారు. మానవీయ పాలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పలు పథకాలు వృద్దులు తదితర రక్షణ అవసరమైన వర్గాలకు భరోసానందిస్తున్నాయన్నారు. సకలజనుల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఅర్ సంపదను సృష్టించి అందరికీ పంచుతూ కొనసాగుతున్న ప్రగతి ప్రస్థానం రాష్ట్ర ప్రజల నడుమ సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తూ, సహోదర భావాన్ని పెంచుతున్నదని స్పష్టం చేశారు. అనేక పథకాలను అమలు చేస్తూ, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసానందిస్తూ, కేసీఅర్ ప్రతి ఇంటికి పెద్దన్నలా రక్షణగా నిలిచి, ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, విజయ ప్రస్థానాన్ని సాగిస్తూ, దేశానికే దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





**ఏన్కూరు, ఆగస్టు 30(మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన విషాద సంఘటన ఏన్కూరులో బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో చోటు చేసుకుంది. ఏన్కూరు చెరువు కట్ట బజారుకు చెందిన కూరాకుల రాకేష్, భాస్కర్ వరసకు అన్నదమ్ములైన ఇరువురు జన్నారం క్రాస్ రోడ్ నుంచి ఇంటికి వస్తుండగా ఏన్కూరు హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో రాకేష్(22), భాస్కర్(20) లు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారంతా పెద్ద ఎత్తున గుమ్మిగూడారు. ఎస్ఐ బాదావత్ రవి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల అనారోగ్యంతో భర్త, రోడ్డు ప్రమాదం కుమారుడు మృతి చెందడంతో తల్లి కన్నీరు మున్నీరుగా విలపించింది.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

### ఉస్మానియా యూనివర్సిటీ లా అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ



**ఇల్లందు, ఆగస్టు 30 (మనం న్యూస్) :** రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఉస్మానియా యూనివర్సిటీ లా అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ పేర్కొన్నారు. ఇల్లందు ప్రెస్క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సమావేశంలో అనురాధ మాట్లాడుతూ గత కొంతకాలంగా తన ప్రమేయం లేకుండానే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నానని సామాజిక వార్తలల్లో చలనం రేకెత్తించిన విషయం విధితమే. కానీ రానున్న ఎన్నికల్లో తాను పాలక పక్షంలో ప్రతిపక్షాలలో కాకుండా స్వయంగా స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయ అరంగ్రేటం చేయనున్నానని తెలిపారు. ముఖ్యంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి అంతంత మాత్రంగానే నడుస్తుందని అభివృద్ధి జరుగుతుందని ప్రజలను మభ్యపెడుతూ స్వంత ఖజానాలు నింపుకుంటున్నారని నిందించారు. నియోజకవర్గ పరిధిలో అనేక రకాల వనరులు కలిగి ఉన్న ప్రాంతాన్ని వనరులు వినియోగించుకోవడంలో పాలకవర్గం విఫలమైందని విమర్శించారు. భూ కబ్జాలు, కుట్రలు, కుతంత్రాలు, ఎవరెవరు ఎవరికి వెన్నుపోటు పొడుస్తారో తెలవని దుస్థితిలో రాజకీయం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయ అరంగ్రేయటం చేసి విద్య వైద్యం తో పాటు వనరుల వినియోగం ఎలా చేయాలో చూపి నియోజకవర్గ అభివృద్ధిని చేపడుతానని భీమా వ్యక్తం చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్య కూతురిగా ఇల్లందు కుట్ర కుతంత్ర రాజకీయాలను కబ్జాకోరు దగాకోర్ల ప్రక్షాళన కావిస్తానని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, చంటి, సఫి, వెంకట్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## పనులు నత్తనడకన జరిగితే చర్యలు

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 (మనం ప్రతినిధి) :** మున్సిపాల్టీలలో జరుగుతున్న పనుల్లో ప్రగతి రావాలని , నత్తనడకన జరిగితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు . బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ , హరితహారం , సమీకృత మార్కెట్లు నిర్మాణం , వైకుంఠదామాలు , టిఎస్బిపాస్ , స్పోరట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , పట్టణ ప్రగతి , సియం హామీలు , స్వచ్ఛ సర్వేక్షన్ అర్బన్ , ఇంటిపన్నులు వసూళ్లు , మరణ ధృవీకరణ పత్రాలు జారీ , మెప్మా తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపాల్టీలో వార్డులను మోడల్గా వార్డులుగా తీర్చిదిద్దేందుకు 2 వార్డులను ఎంపిక చేయాలని చెప్పారు . మురుగునీటి నిల్వలున్న ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ వేయాలని చెప్పారు . దోమలు వ్యాప్తి చెందకుండా నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు . డిఆర్సిసి కేంద్రాల్లో పొడి వ్యర్థాలు విక్రయాలు చేపట్టాలని చెప్పారు . స్వచ్ఛ వాహనాలు నిర్వహణతీరును పరిశీలించిన కలెక్టర్ మరమ్మత్తులకు గురైన వాహనాలకు మరమ్మత్తులు నిర్వహించి వినియోగంలోకి తేవాలని చెప్పారు . హరితహారంలో నిర్ధేశించిన మేర మొక్కలు నాటాలని , నాటిన ప్రతి మొక్క సంరక్షణ చర్యలు చేపట్టడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని చెప్పారు . వారం రోజుల్లో హరితహారంలో కేటాయించిన లక్ష్యం మేర మొక్కలు నాటే ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు . మున్సిపాల్టీలోని 103 వార్డుల్లో బృహత్ పకృతి వనాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఇప్పటి వరకు 91 పూర్తి చేసి 158092 మొక్కలు నాటినట్లు చెప్పారు . 103 ప్రాంతాల్లో తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67 ప్రాంతాల్లో ప్రాంగణాలు ఏర్పాటు చేశామని , మిగిలిన 36 ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని చెప్పారు . సమీకృత నాన్ వెజ్ బ్లాకులు సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని చెప్పారు . మార్కెట్లు ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని , పనులు వేగవంతం చేయాలని సూచించారు . నిరంతరం పనులు పర్యవేక్షణ చేస్తూ వేగవంతం చేయాలని ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పాల్వంచ , ఇల్లందు , మణుగూరులలో యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు . గ్రీన్ బడ్జెట్ కేటాయింపుపై నివేదికలు అందచేయాలని చెప్పారు . నిర్మాణాలు పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు , మంజూరైన పనులను గ్రౌండింగ్ చేయాలని చెప్పారు . సియం హామి పనులు తక్షణం ప్రారంభించాలని చెప్పారు . స్వచ్ఛ సర్వేక్షన్ అర్బన్ కార్యక్రమంలో నిర్దేశించిన విధంగా సిటిజన్స్ ఫీడ్

## ప్రజా సేవ – అభివృద్ధి ధ్యేయం

### సత్తుపల్లి నియోజకవర్గంలో 10 కోట్ల రూపాయలతో నూతన బీటీ రోడ్ల నిర్మాణం

### ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి సండ్ర కృతజ్ఞతలు



**సత్తుపల్లి టౌన్, ఆగస్టు 30 ( మనం న్యూస్ ) :** అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా, ప్రజాశ్రామికుడు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సారధ్యంలో నియోజకవర్గంలో నూతనంగా 10 కోట్ల రూపాయల ఎస్.డి.ఎఫ్ నిధులతో బీటీ రోడ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోని విడుదల చేసినట్లు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టేకులపల్లి నుండి కొర్లగూడెంకు 4కోట్ల 50 లక్షల రూపాయలు, లంకపల్లి పిడబ్ల్యుడి రోడ్ నుండి కిష్టారం వయా గురవాయిగూడెం రోడ్డు 2 కోట్ల రూపాయలు, మండలపాడు నుండి మొండికుంట రోడ్డుకు 1 కోటి 50 లక్షలు, గంగారం నుండి సత్యానారాయణపురంకు 2 కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన చేస్తున్న సీఎం కేసీఆర్కు అండగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలకు మళ్లీ సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# అలుపెరగకుండా ఎంఎల్ఏ వనమా విస్తృత పర్యటనలు

- మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- వార్డుల్లో పాదయాత్రల ద్వారా ప్రజలతో మమేకం
- 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 30 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం పట్టణంలోనో మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో అలుపెరగకుండా కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు విస్తృత పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మున్సిపాలిటీలోని పలు వార్డులలో వనమా పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. ఏడు పదులు దాటిన వయసులో కూడా ఎమ్మెల్యే వనమా అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఔరా అనిపించుకుంటున్నారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ, కొత్తగూడెం అభివృద్ధిలో తన ముద్ర చెరగనిదని తెలిపారు. రామవరం పట్టణంలో ఎమ్మెల్యే వనమా విస్తృతంగా పర్యటించి సుమారు రూ .30 కోట్ల అభివృద్ధిపనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అభివృద్ధి చేసిన తనకు మాత్రమే ప్రజల మద్దతు కోరే హక్కు ఉందని, చివరి రక్తపు బొట్టు వరకు కొత్తగూడెం ప్రజలకు సేవ చేస్తానని, ప్రజలే దేవుళ్లు నేను పూజారిని మాత్రమేనని వనమా తెలిపారు. తెలంగాణ సిఎం కే.సి.ఆర్, మంత్రి కేటిఆర్ల సూచనలే తనకు ఆదర్శమని, తానున్నా లేకున్నా అభివృద్ధి చిరస్మరణీయంగా నిలిచిపోవాలన్నదే తన ధ్యేయమని వనమా తెలిపారు. పదవులున్నా లేకున్నా 40 సంవత్సరాల నుండి కొత్తగూడెం ప్రజలకు సేవ చేస్తునే ఉన్నానని, వార్డు మెంబర్ నుండి మంత్రి స్థాయి వరకు కొత్తగూడెం ప్రజలు ఆశీర్వదించబట్టే ఎదిగినా, ఒదిగి ఉన్నానని వనమా తెలిపారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాలను జంటనగరాలుగా తీర్చిదిద్దుతున్నానని 25 కిలోమీటర్ల దూరం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశానని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు సాయశక్తులా పనిచేస్తున్నానని, కొత్తగూడెం అభివృద్ధిలో తనకు ఎవరు సాటిలేరని ఎంఎల్ఏ వనమా ఛాలెంజ్ విసిరారు.రాబోయే ఎన్నికల్లో నిలబడేవాళ్లు, ఏమి అభివృద్ధి చేశారని ఆత్మవిమర్శ చేసుకోవాలని, కొత్తగూడెం ప్రజలు చైతన్యవంతులు డబ్బు సంచులకు అమ్ముడుపోయేవారు కారని వనమా గుర్తుచేశారు.తనకంటే ఎవరైనా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని నిరూపిస్తే రాజకీయాలనుండి విశ్రమిస్తానని వనమా సవాల్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి బస్తీలు , ప్రతి గ్రామాల్లో తాను చేసిన అభివృద్ధి కనబడుతుందని, ఎవరెన్ని కుట్రలు చేసినా , కేసిఆర్ చలువతో విజయం సాధిస్తానని వనమా ఆత్మవిశ్వాసంతో పేర్కొన్నారు.ఎమ్మెల్యే వనమా విస్తృత పర్యటన సందర్భంగా వార్డులలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు, అభిమానులు వనమాకు అపూర్వ స్వాగతం పలికారు.రామవరంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వయస్సును లెక్కచేయకుండా వనమా విస్తృతంగా పర్యటించారు. చిట్టిరామవరంలో ఎమ్మెల్యే వనమా బంజార మహిళలతో నృత్యం చేసారు . రామవరం వనమా పర్యటన ముందు భారీ ద్విచక్రవాహన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు , మున్సిపల్ చైర్పర్సన్ కాపుసీతాలక్ష్మి , కౌన్సిలర్లు మోరె రూప , కూరపాటి విజయలక్ష్మి , కోలాపురి ధర్మరాజు , వేముల ప్రసాద్ , పల్లపు లక్ష్మణ్ , పులిగీత , పరమేష్ యాదవ్ , కంచర్ల జమలయ్య , మునిగడపు పద్మ , భూక్యా శ్రీను , బి.ఆర్.ఎస్ . నాయకులు ఎంఎ రజాక్ , కాసుల వెంకట్ , జేవిఎస్ చౌదరి , మోరె రమేష్ , గౌస్ , కూరపాటి సుధాకర్ , బాలాజీనాయక్ , భూక్యా శ్రీను , మజీద్ , సురేందర్ , పురుషోత్తం , రెడ్డి బ్రదర్స్ , తొగరు రాజశేఖర్ , ఆవునూరి చంద్రయ్య , కొయ్యాడ శ్రీను , దొమ్మేటి నాగేశ్వరరావు , సూర్యనారాయణ , పితాని సత్యనారాయణ , అరుణ్ మరియు బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , మహిళలు మరియు మున్సిపల్ శాఖాధికారులు పాల్గొన్నారు .

# ఆదివాసీ చదువుల తల్లికి సింగరేణి అధికారుల బాసట

– 'మన్నెవార్ కొలవారు' గిరిజన తెగలో మొట్టమొదటి మెడిసిన్ సీటు సాధించిన సంఘర్ష స్రవంతి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 30 (మనంప్రతినిధి):** ఆదివాసీ చదువుల తల్లి చదువుకి సింగరేణి అధికారులు బుధవారం కొత్తగూడెం జిఎం ఆఫీస్ లో ఆమెకు ఆర్థిక చేయూతను అందించారు. అసిఫాబాద్ కొమరంభీం జిల్లా మారుమూల మండలమైన ధాహెగాన్ మండలం చంద్రవెల్లికి కి చెందిన సంఘర్ష స్రవంతి నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి ప్రభుత్వ కోటాలో కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీ లో సీట్ సాధించింది. ఆమె తండ్రి చిన్నతనములో చనిపోవడంతో, తల్లి కూలి పనులు చేసి స్రవంతిని చదివించగా, ప్రస్తుతం ఆమెకు హాస్టల్ ఫీజు మరియు ఇతర ఖర్చులకు సైతం ఇబ్బందిపడే పరిస్తితిలో ఉన్నారు.వారి పరిస్తితి చాలా దనీయంగా ఉన్ననూ, వారు రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం అయిననూ కానీ ఆమె ఇప్పటివరకు ఆదివాసి (పివిటిజి) మన్నెవార్ కొలవారు గిరిజన తెగలో ఉన్ననూ, తాను విద్యకు వదలక, మన్నెవార్ కొలవారు గిరిజన తెగలో మెడిసిన్ లో సీట్ సంపాదించిన ఏకైక వ్యక్తి ఈమె కావడం గమనార్హం. ఇటీవల పలు దినపత్రికలలో ఈమె ఆర్థిక పరిస్తితి పై వార్తలు రావడముతో కారేపల్లి ఎస్ ఐ పుష్పాల రామరావు స్పందించి సింగరేణి కొత్తగుడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు దృష్టికి తీసుకుపోవడముతో ఆయన స్పందించి బుధవారం స్రవంతికి తన కార్యాలయములో 10 వేల రూపాయల చెక్ అందచేయగా, ఇల్లందు ఏరియా సెక్యూరిటి అధికారి అంజి రెడ్డి 10 వేల రూపాయలు నగదు మరియు కొత్తగుడెం ఏరియా సెక్యూరిటి అధికారి రమణ రెడ్డి5 వేలు మొత్తముగా 25 వేలు హాస్టల్ ఫీజు కొరకు అందచేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లడుతూ, స్రవంతీ నేపద్యం, వారి ఆర్థిక పరిస్తితి గురించి ఏస్ ఐ రామారావు తెలియచేయడంతో, సహకారమందించామని భవిష్యత్తులో ఆమెకు మరింత సహకారమందిస్తామని తెలిపారు. మరియు కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీ లో సీట్ సాధించిన స్రవంతికి ప్రత్యేక అబినంధనలు తెలియజేస్తూ, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఆదివాసులు విద్యలో ముందుకు వెళ్లాలని కోరారు . ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ అధికారి రమణ రెడ్డి, ఇల్లందు ఏరియా సింగరేణి సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, ఎస్ ఐ పి రామరావు మరియు శ్రవంతి వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు 78వ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం సూపర్ బజార్ సెవెన్ హిల్స్ ఏరియా లో గల మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు విగ్రహానికి బుధవారం అభిమానుల నడుమ ఆయన కుమారులు ఘనంగా నివాళులర్పించారు. కొత్తగూడెం ప్రాంత సుపరిచితులు మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరావు 78వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కోనేరు నాగేశ్వరరావు కుమారులు, కోనేరు సత్యనారాయణ (చిన్ని) మరియు కోనేరు పూర్ణచంద్రరావు కోనేరు నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, కోనేరు నాగేశ్వరరావు, అగ్రవాల్, స్మార్ట్ శీను, ఆవాల శ్రీను, రవి గౌడ్, మైనార్టీ నాయకులు ఆఫీస్ బాయ్, స్టీవెన్ లాజరస్, హరిహరన్ యాదవ్, జోగు ప్రదీప్, ప్రభాకర్, గుమలాపురం సత్యనారాయణ, కిరణ్, మధుర బస్తి సాయి, బుడగం మల్లయ్య, అల్లి వినయ్, వడ్డేపల్లి జాను, హరీష్, ఉదయ్ కుమార్, రహీం జానీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న రేషన్ మాఫియా

**అశ్వాపురంచ ఆగస్టు 30 (మనం న్యూస్) :** రూట్ మార్చిన రేషన్ బియ్యం మాఫియా డాన్ లు కొత్త అవతారం పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి అడ్డాగా మారింది. గ్రామస్తులు నిత్యం ఆదే పనిగా వ్యాపారం కొనసాగిస్తూ టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సేకరించి నిల్వ చేసి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. పోలీసులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నా వ్యాపారం మాత్రం ఆపడంలేదు. బియ్యం కొనుగోలులో బడా నాయకుల హస్తం ఉందని తెలుస్తుంది వివరాల్లోకి వెళితే రేషన్ బియ్యాన్ని 25 కేజీల బ్యాగులు. చేసుకొని . భద్రాచలంలో పలు కాలనీలో విక్రయిస్తున్న రేషన్ మాఫియా డాన్ లు ఒక్కొక్క బ్యాగు 1175 రూపాయలకు విక్రయిస్తున్నారు ఈ విక్రయిస్తున్న సదరు వ్యక్తి ఫోన్ నెంబర్ కూడా వాళ్ళకి ఇచ్చినట్టు. చెపుతున్నా బాధితులు తన ది అశ్వాపురం అని చెప్పి మహిళలను మోసం చేసిన సదరు విక్రయదారుడు.. అసలు ఈ రేషన్ బియ్యం ఎక్కడినుంచి వస్తున్నాయి ఎవరు ఇస్తున్నారు అనేది తెలియాలి ?




# పనులు నత్తనడకన జరిగితే చర్యలు

**(మొదటి పేజీ తరువాయి) :** బ్యాక్ తీసుకోవాలని సూచించారు . పారిశుధ్య కార్యక్రమాలు , ఇంటిపన్నులు వసూళ్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు . వృద్ధాప్య పింఛన్లు తీసుకుంటూ మరణించిన స్పౌజ్లకు పించను మంజూరుకు విచారణ ప్రక్రియ పూర్తి చేసి పోర్టల్లో అప్లోడ్ చేయాలని చెప్పారు . పింఛన్లు అప్లోడ్ ప్రక్రియపై ప్రతి రోజు నివేదికలు అందచేయాలని చెప్పారు . పెండింగ్ ఉన్న వృద్ధాప్య పింఛను స్పౌజ్ దరఖాస్తులు శుక్రవారం వరకు విచారణ నిర్వహించి అప్డేట్ చేయాలని చెప్పారు . ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు , మున్సిపల్ ప్రత్యేక అధికారులు అర్జున్ , పురందర్ , అలీం , మున్సిపల్ కమిషనర్లు రఘు , స్వామి , కుమారస్వామి , ఉమామహేశ్వరావు , ప్రజారోగ్య ఈఈ రంజిత్ , డిఈ శ్రీనివాస్ , డిఈలు , ఏఈలు , టిపిఓలు తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీదే అధికారం

## – వైరా నియోజకవర్గ నాయకులు బాలాజీ నాయక్ – గడపగడపకు 'సోనియమ్మ సారె



**'ఏన్కూరు, ఆగస్టు 30(మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి, అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బాలాజీ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని రాయమాదారం గ్రామంలో 'గడపగడపకు కాంగ్రెస్–సోనియమ్మ సారె' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీలకతీతంగా ప్రతి మహిళకు బాలాజీ–పద్మ దంపతులు పసుపు–కుంకుమ, చీరలను పంపిణీ చేశారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, రూ.4 వేల పింఛన్, తదితర అంశాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు లేకుండా, ఎవరికి బీ–ఫామ్ వచ్చిన పార్టీని గెలిపించుకునే విధంగా పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సమగ్ర అభివృద్ధి జరిగిందని, మరలా ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోతు నరసింహారావు, భూక్య వెంకటేశ్వర్లు, బానోత్ శ్రీను, రాజేష్, వంశీ, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకుల అరెస్ట్



**ఏన్కూరు, ఆగస్ట్ 30(మనం న్యూస్):** సూర్యాపేటలో జరిగే మహా ధర్నాకు వెళ్తున్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను బుధవారం ఏన్కూరు పోలీసులు అరెస్టు చేశారు. బీఎస్పీ పార్టీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమానికి సూర్యాపేట వెళ్తున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు యంగల నరేష్ మాట్లాడుతూ..శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న తమను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ధీటైన పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని మరోసారి రుజువు అయిందన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా భయపడేది లేదన్నారు. అభివృద్ధి చేస్తానని చెప్పి అక్రమ అరెస్టులు ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. అరెస్టు అయిన వారిలో కిన్నెర బాబు, యంగల వెంకటి, కాకాటి మహేష్, సత్యం, నరసయ్య, శీను తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ కంచుకోటగా మధిర

### బిఆర్ఎస్‌లో 15 కుటుంబాలు చేరిక



**బోనకల్, ఆగష్టు 30(మనం న్యూస్) :** బోనకల్ మండలం గోవిందపురం (ఎల్) గ్రామం లో కాంగ్రెస్ , వివిధ పార్టీల నుండి 15 కుటుంబాలు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసే పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మధిర నియోజక వర్గం లో పాతర వేసే రోజులు వచ్చాయన్నారు. అందుబాటులో లేని, ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకోకుండా ఎన్నికలు సమయం లో వచ్చి మాయమాటలు చెప్పి ఒట్లు వేపించుకునే నాయకత్వాన్ని ప్రజలు తరిమి కొట్టాలనే ఆలోచనలో ఉన్నారన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాకారులను గుర్తించిన కెసిఆర్ కు కృతజ్ఞతలు



**తిరువమలాయపాలెం, ఆగస్టు 30 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో దూమ్ ధూమ్ ద్వారా రాష్ట్ర ఆవశ్యకతను ప్రజలకు వివరించిన తెలంగాణ కళాకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించారని, రాష్ట్రవ్యాప్తంగా 583 మందికి ఉద్యోగాలు ఇచ్చారని, వారికి 30 శాతం పిఆర్‌సిని ప్రకటించడం ఆనందదాయకమని కళాకారులు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ కి మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్‌కి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్‌కి, డైరెక్టర్ మామిడి హరికృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కొమ్ము రమేష్, కోంద్రు హుస్సేన్, పీడియాల లక్ష్మణ్, గోవింద గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ హాల్లో, రక్షా బంధన్



**ఖమ్మం, ఆగష్టు 30(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా బార్ (అడ్వకేట్స్ ) అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రెసిడెంట్ దిరిశాల కృష్ణారావు అధ్యక్షతన జరిగిన, రాఖి పండుగ కార్యక్రమానికి, ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జగ్జీవన్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా, బహ్మకుమారీలు అరుణ , గీత , రమాదేవి , మోహిని తదితరులు వచ్చి, న్యాయమూర్తికి రాఖీ కట్టారు. ఇంకా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మన్నెపల్లి బసవయ్య, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి తదితర న్యాయవాదులకు రాఖిలు కట్టి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా, న్యాయవాదులు బ్రహ్మకుమారీల, గొప్పతనాన్ని, మంచి మనస్సును అభినందించారు.

## ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలని టిడిపి వినతి



**బోనకల్, ఆగస్ట్ 30(మనం న్యూస్) :** గత ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రజలకు తెరాస ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వాటిని వెంటనే నెరవేర్చాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు బుధవారం తహశీల్దార్ పున్నం చందర్ కు అందించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికలలో, పలు సందర్భాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనార్టీలకు పలు హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చటంలో విఫలమయ్యారని విమర్శించారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మిస్తామని వాటిని పూర్తిస్థాయిలో నిర్మించలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించలేదని రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ రైతు సంఘం అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, మండల నాయకులు మామిళ్ల కోటేశ్వరరావు, గిరిజన సంఘం నాయకుడు బానోతు శివాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత పోస్టులపై కేసు నమోదు

**కారేపల్లి, ఆగస్టు 30 (మనం న్యూస్);** సామాజిక మాధ్యమాలైన వాట్సాప్ గ్రూపులో అనుచిత పోస్టు పెట్టినందుకు గాను వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై పుష్పల రామారావు తెలిపారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన మండేపూడి సత్యనారాయణ అనే వ్యక్తి పొలిటికల్ పంచ్ అనే గ్రూపులో ముఖ్యమంత్రి కేసీఆర్ ను అగౌరవపరిచేలా పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ పట్ల భుక్యా చందు అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా గ్రూప్ అడ్మిన్ సైతం అనుచిత పోస్టులను నియంత్రించనందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భరత్ విద్యాసంస్థలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మధిర,ఆగస్ట్30(మనం న్యూస్):** మధిర పట్టణంలోని భరత్ పాఠశాలలో విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత, వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రేమానురాగాల వాతావరణంలో విద్యార్థినీయులు విద్యార్థులకు రాఖీ కట్టి తమ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సోదర సోదరీమణులు ఆప్యాయత,అనురాగం, రక్షాబంధన్ ఆవశ్యకతను గురించి విద్యా సంస్థల అధినేతలను శీలం విద్యాలత, వెంకటరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, డీన్ రవీందర్ రెడ్డి, ఉమా,స్రవంతి, నాగరాజు, పాషా, అజీమ్,గణేష్,శశికళ,భాస్కర్ పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన

**మధిర,ఆగస్ట్30(మనం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ , జూనియర్ కళాశాల మధిర సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో గణేష్ , స్థానిక తాసిల్దార్ వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. ఆర్డీవో గణేష్ ప్రసంగిస్తూ విద్యార్థులందరూ కూడా ఓటు యొక్క విలువను తెలుసుకుని ఓటు హక్కు కోసం ఓటరు గా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులందరూ ఉన్నత విద్యాభ్యాసం చేసి మంచి స్థాయిని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ ఎల్ ఎం ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి జయదాసు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, లియో క్లబ్ కోఆర్డినేటర్ ఇందిర ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుజాత , జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి.తావూర్యా ,అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై స్వామివారు గిరిప్రదక్షిణ

**ఎర్రుపాలెం, ఆగస్ట్30(మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు బుధవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గరుడవాహనంపై గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, వేదపండితులు అనంతశయినాచారి, వసంత కుమార్ శర్మ, సాయి అభిలాష్, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కే విజయ్ కుమారి, అర్చకులు సిబ్బంది మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం జమలాపురం వారు కోలాటం నిర్వహించారు.

## పాలేరు నియోజకవర్గానికి రూ. 125 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులు

### ముఖ్యమంత్రికి, ఎంఎల్ఏ కృతజ్ఞతలు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న

**తిరుమలాయపాలెం, ఆగస్టు 30(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గ ప్రగతి పురోగతికి అహర్నిశలు కృషి చేసిన పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సేవలు ఎన్నటికి మరువలేమని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాష పోయిన వీరన్న కొనియాడారు. పాలే నియోజవర్గ అభివృద్ధి కొరకు125 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## బిఎస్పి నాయకుల ముందస్తు అరెస్ట్

**కూసుమంచి ,ఆగస్టు 30(మనం న్యూస్):** కూసుమంచి మండలంలో గల బిఎస్పీ పార్టీకి చెందిన ఖమ్మం జిల్లా కార్యదర్శి బుర్ర ఉపేందర్, ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ ఉప్పల మంజుల, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి, కూసుమంచి మండల అధ్యక్షుడు దుంపల సాయిచరణ్ తదితరులను కూసుమంచి పోలీసులు అరెస్టు చేశారు. చలో సూర్యాపేట కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తెల్లవారుజామునే కూసుమంచి పోలీసులు దౌర్జన్యంగా హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని ఆరోపించారు, కెసిఆర్ నిరంకుశ పాలనకు ఇదే నిదర్శనం అని అరెస్టయిన వారు విమర్శించారు. కెసిఆర్ నీ నియంత పాలన బహుజన సమాజం చూస్తూనే ఉందినీ ,రాబోయే ఎలక్షన్ లో దీనికి తగిన సమాధానం మా బహుజన ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ

**తిరుమలాయపాలెం, ఆగస్టు 30 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఏలువరిగుడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రవమాలను ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామ సర్పంచి దేవరం. దేవేందర్ రెడ్డీతో కలిసి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా జరుగుతున్నాయని ముఖ్యంగా ఏలువారిగుడెం గ్రామంలో దాదాపు 50 లక్షల సిసి రోడ్ల నిర్మాణం మరియు 20 లక్షల రూపాయలు నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి మరియు అంగన్వాడి ప్రహరి గోడ నిర్మాణం కుడా నిధులు మంజూరు అయ్యాని తెలియచేస్తూ అదేవిధంగా వాటి అభివృద్ధి కార్యక్రమాలను కూడా పరిశీలించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప- సర్పంచ్ ఉపేందర్, టిఆర్ఎస్ యువజన నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ఆశావర్కర్లపై పోలీసుల లాఠీచార్జిని ఖండించండి

### సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా

**తిరుమలాయపాలెం, ఆగస్టు 30 (మనం న్యూస్) :** సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్లి న ఆశా వర్కర్లపై పోలీసులు దౌర్జన్యం చేయడం, గాయపరచడం, అరెస్ట్ చేసి నారని పోలీసుల చర్య ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో ఖండించారు. మహిళల అనే విచక్షణ మరిచి పోలీసులు వ్యవహరించిన తీరు సభ్య సమాజానికి అవమానకరమైనదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ సర్వీస్ లను క్రమబద్ధీకరించాలని, మెడికల్ బోర్డు విడుదల చేసిన హెల్త్ అసిస్టెంట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని మంగళవారం హైదరాబాదులో ట్యాంకుబండ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రెండవ ఏఎన్ఎం లను అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా5లక్షల మంది ఉపాధ్యాయ శిక్షణ పొందిన అభ్యర్థులు ఉంటే, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులకు కేవలం 5000 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడానికి వ్యతిరేకంగా హైదరాబాదులో డీఎస్సీ అభ్యర్థులు నిరసన వ్యక్తం చేస్తుంటే,వారి పైన లాఠీ చార్జి చేయడం దుర్మార్గమనీ , ప్రభుత్వ, పోలీసుల ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని పేర్కొన్నారు. వెంటనే పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

### ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలల నిర్వహణ

### పిడిఎస్యు ఆధ్వర్యంలో ధర్నా

**ఇల్లందు, ఆగస్టు 30 (మనం న్యూస్) :** ఇల్లందు పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు ఏర్ప రాజేష్ మంగళవారం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇల్లందులో శ్రీచైతన్య విద్యాసంస్థ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం పిడిఎస్యు రాష్ట్ర నాయకుడు ఇర్ప రాజేష్ మాట్లాడుతూ.రాష్ట్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలనీ,శ్రీచైతన్య విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిస్తామని విద్యాసంస్థలను హెచ్చరించారు.ప్రభుత్వ గుర్తింపు లేకుండా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో శ్రీచైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆందోళన నిర్వహించిన పిడిఎస్ యు విద్యార్థి నాయకుల పై యాజమాన్యం , పోలీసులు కుమ్మక్కై నలుగురి పై మోపిన తప్పుడు కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కరీంనగర్ జిల్లా డి ఈ ఓ ఎం ఈ ఓ లను తక్షణమే సస్పెండ్ చేయాలనీ,శ్రీచైతన్య విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పిడిఎస్యు విద్యార్థి నాయకులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలినీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘ నాయకులు పునెం ప్రవీణ్, చింత దీలీప్,చందు,రాకేష్,సంతోష్,వంశీ,మహేందర్,పాల్గొన్నారు.






## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీతం

**మణుగూరు, ఆగష్టు 30 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సమితి సింగారం పరిధిలోని పద్మశాలిసంఘం భవనంలో రాఖీ పౌర్ణమి రోజున గాయత్రి దేవి పూజ, యజ్ఞోపవీతం కార్యక్రమం అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి ల యొక్క జంధ్యం విశిష్టత పూజారి వెంకటేశ్వర్లు కుల బాంధవులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ సంఘంలోని వారందరూ ఐక్యతతో ఉంటే బలమైన శక్తిగా మారుతుంది కాబట్టి మనమందరం ఐక్యతతో బలమైన శక్తిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య సెక్రటరీ కోట శ్రీనివాస్, మహేశ్వరపు రమేష్, కొలిపాక ప్రభాకర్, వెన్నం వెంకట్రావు, కొరివి బసవయ్య, ఎనగాల వెంకన్న, దాసరి విశేషం, చాడ శ్రీనివాస్ సిరిపురం కోటేశ్వరరావు తుమ్మ లక్ష్మీనారాయణ జాగీరపు చంద్రశేఖర్, గంగిశెట్టి శ్రీనివాస్, వెన్నం రమేష్, రాపోలు గోపాలకృష్ణ ,కోట వెంకటేశ్వరరావు, వనం శ్రీనివాస్, అని పెద్ది నరసింహారావు, మిడి బిడ్డ సత్యనారాయణ, జాగిరపు కనకయ్య కుల బాంధవులు పాల్గొన్నారు.

## రెడ్డిమల్ల మృతికి సంతాపం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 (మనం ప్రతినిధి) :** బీసీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు బుధవారం వేకువ జామున ఆకస్మికంగా గుండె పోటుతో మరణించారు. ఆయన మృతి బాధాకరమని సన్నిహితులు సంఘ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, పామర్తి అంకివీడు ప్రసాద్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



## శ్రీనుని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**కరకగూడెం, ఆగస్టు 30 (మనం న్యూస్):** కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన నైనారపు శ్రీను గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకొని,ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకట రత్నమ్మ, మండల కార్యదర్శులు చందా నాగేశ్వరరావు, షేక్ రఫీ, మండల నాయకులు పోలేబోయిన సీతారాం బాబు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## మీసేవ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

**దమ్మపేట, ఆగష్టు 30(మనం న్యూస్) :** మీ సేవ నిర్వహకుల సమస్యలపై తహశీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందచేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మీసేవ కమిషన్లు పెంచడం జరగలేదని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మీ సేవ నిర్వహణ అనేది చాలా కష్టంగా ఉందని, ఇప్పుడు మీసేవ 2.0 అని అంతా సిటిజన్ ఫేవరెట్ గా సర్వీసులు ఇవ్వడం జరిగిందని, మీ సేవలో చాలా సర్వీసులు తీసివేయడం వల్ల మీసేవ నిర్వాహకులు సర్వీసులు సరిగా లేక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తహశీల్దార్‌కు వివరించారు. అంతేకాకుండా కరెంట్ బిల్లులు ఇంటర్నెట్ చార్జీలు, రూమ్ రెంట్లు ,కట్టలేని పరిస్థితి ఏర్పడిందని, దీని గురించి 2018 సంవత్సరంలో మా సమస్యలపై సమ్మె నోటీసు ఇవ్వగా నాలుగు నెలల్లో తీరుస్తామని ప్రభుత్వం వారు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీసేవ నిర్వాహకుల వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ రామారావు ,మరియు ఉదయగిరి శివ కోటేశ్వరరావు దమ్మపేట, మహేష్ నాగుపల్లి ,అప్పన్న పట్వారి గూడెం, పూణే ప్రసాద్ దమ్మపేట తదితరులు పాల్గొన్నారు



## సీసీ రోడ్డు తవ్వుతున్నా పట్టించుకోని అధికారులు...

**కరకగూడెం, ఆగస్టు 30 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని మోత గ్రామంలో సిసి రోడ్లను కొంతమంది వ్యక్తులు తమ ఇష్టానుసారంగా తాగుతున్నారని అధికారులకు చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్లు కట్ చేస్తున్నారని సంబంధిత అధికారులకు తెలియజేసిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సిసి రోడ్ ని కట్ చేసే వారిని నిలదీస్తే వారు ఇష్టం వచ్చినట్టు తిడుతున్నారని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత రోడ్లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి రోడ్డు నిర్మాణాలు చేపడుతుంటే కొంతమంది తమష్టాంగ వ్యవహరిస్తున్నారని అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# సమ్మె విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం

**–ప్రభుత్వ మెడలు వంచుతాం..బెదిరింపులకు భయపడం**
**–క్రమబద్ధీకరణ డిమాండు అంగీకరించే వరకు సమ్మె కొనసాగుతుంది**
**–ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 (మనంప్రతినిధి) :** రెండో ఏఎన్ఎంలు తమ న్యాయమైన క్రమబద్ధీకరణ డిమాండ్ పరిష్కరించాలని ప్రజా సామ్యపద్ధతిలో సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వీరి డిమాండ్లను పరిష్కరించకుండా సమ్మె విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతోందని ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ ఆరోపించారు. జిల్లా కార్యాలయం ధర్నాచౌకులో ఏర్పాటు చేసిన శిభిరం వద్ద బుధవారం అయన మాట్లాడుతూ, పక్షం రోజులుగా రెండో ఏఎన్ఎంల సమ్మె చేస్తుంటే రెండుసార్లు నామమాత్రంగా చర్చలు జరిపి చేతులు దులుపుకున్నారని అన్నారు. బుధవారం ప్రభుత్వ ప్రతినిధులుగా జిల్లా వైద్య అధికారి, సిబ్బంది కలెక్టరేట్ నిరసన శిభిరం వద్దకు వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సిబ్బందిపై బెదిరింపులకు పాల్పడ్డారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సమ్మె విరమించకుంటే విధులనుంచి తొలగిస్తామని, పరీక్షల్లో వెయిటేజి మార్కులు తగ్గిస్తామని ప్రభుత్వ పెద్దల మాటగా చెపుతూ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. బెదిరింపులకు తలొగ్గమని,డిమాండ్ పరిష్కరించేవరకు సమ్మె



కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోదని, దిగిరాకుంటే ప్రభుత్వ మెడలు వంచైనా క్రమబద్ధీకరణ డిమాండును సాధించుకుంటామని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో ఏఎన్ఏంల యూనియన్ జిల్లా అధ్యక్షులు సజ్జు బేగం, కార్యదర్శి ప్రియాంక, నాయకులు అరుణ, పార్వతి, సుమలత, పుష్ప, రాములమ్మ, సంధ్యారాణి, విరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# వొట్టే జానయ్య యాదయ్య పై దాడుల్ని ఆపాలి

**–బహుజన బిడ్డ కుటుంబానికి ప్రతి ఒక్కరం అండగా నిలబడదాం**
**–డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ పిలుపు : హౌస్ దిగ్బంధన చేసిన పోలీసులు**

**ఖమ్మం, ఆగష్టు 30(మనం న్యూస్) :** బహుజన బిడ్డలపై ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తుందని , ఈ క్రమంలోనే సూర్యాపేట వొట్టే జానయ్య యాదవ్ పై పోలీసులు అక్రమంగా కేసులుపెట్టి నిర్బంధాలకు , దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. దీనిని ప్రతి ఒక్క బహుజనుడు ఖండించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ పిలుపునిచ్చారు . ఎలాంటి వివాదం లేని జిల్లా సహకార గిడ్డంగుల చైర్మన్ వొట్టే జానయ్య యాదవ్ పైన ఆయన కుటుంబ సభ్యుల పైనా కిడ్నప్ వంటి



అక్రమ కేసుల్ని బనాయించి బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇది అన్యాయమన్నారు . ఆధిపత్య కుల పార్టీలు తమ గెలుపు కోసం బహుజనుల్ని భయబ్రాంతులకు గురిచేసి ఓట్లు వేసుకోవాలని చూస్తోందని , దీన్ని ప్రతి ఒక్క బిసి , ఎస్సీ , ఎస్టీ ముస్లిం మైనారిటీ బిడ్డలు గుర్తించి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ ఓట్లు కూడా రాకుండా చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు . బహుజనాల్లో చైతన్యం వచ్చిందని , పల్లెలకు పల్లెలు బహుజనులు ఏకమవుతున్నారని రానున్న ఎన్నికల్లో తప్పకుండా బిఆర్ఎస్ కి తగిన బుద్ది చెప్తారన్నారు.

# 'ప్రియదర్శిని'లో సైనికులతో రక్షాబంధన్

**ఖమ్మం, ఆగష్టు 30(మనం న్యూస్) :** సంస్కృతి ఫౌండేషన్ హైదరాబాద్ వారి అధ్వర్యంలో లో స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు సైనిక సోదరులకు రంగు రంగు రాఖిలను పంపించడం జరిగింది. దేశంలో మనమంతా ధైర్యంగా, స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటేఅది



భారత సైన్యం దయవల్లే. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మనలను కంటికి రెప్పలా కాపాడుతోన్న భారత సైనికులు, వారి ధైర్య సాహసాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అటువంటి వారి కోసం ప్రియదర్శిని కళాశాల విద్యార్థినులు రాఖీ లను తయారుచేసి, కోనుగోలు చేసి ఆర్మీ లో వున్న సైనికులకు పంపించటం జరిగింది. మొత్తం 1560 రాఖీ లను సంస్కృతి ఫౌండేషన్ ఖమ్మం ఇంఛార్జి శ్రీ రామకోటి రెడ్డి కి అండచేయటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సైనికులు మన దేశానికి రక్షకులు. మనం ప్రతి రాత్రి ప్రశాంతంగా నిద్రపోవడానికి వారు తమ జీవితాలను త్యాగం చేస్తారు. మన మాతృభూమిని కాపాడుకోవడం వారి కర్తవ్యం. వారు ప్రతిరోజూ సౌకర్యవంతమైన జీవితాన్ని గడపలేరు ఇప్పటికీ వారు మన దేశాన్ని విధిగా కాపాడుతున్నారు.ప్రతి సైనికుడు నిజమైన దేశభక్తుడు. వారు మన దేశం చుట్టూ శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తున్నారు. మన దేశం తీవ్రవాదం వంటి ఏదైనా పెద్ద సమస్య ఎదుర్కొన్నప్పుడు, ఈ సైనికులు మనల్ని రక్షించడానికి వస్తారు. ఈ కార్యక్రమం లో మా కళాశాలని ఎంపిక చేయడం హర్షించ దగ్గ విషయమని, సంస్కృతి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దేశభక్తి పై ప్రేమ చూపించడం జరుగుతుంది. దేశభక్తి ప్రాథమిక రూపం మీ స్వంత దేశంపై ప్రేమ. పాఠశాలల్లో దేశభక్తిని బోధించినట్లయితే, విద్యార్థులు నెమ్మదిగా అభివృద్ధి చెందుతారు అతని/ఆమె దేశం పట్ల గర్వపడతారు. దేశంలోని ప్రాథమిక నిర్మాణాల పట్ల గౌరవం ఎందుకు ముఖ్యమో కూడా విద్యార్థులు అర్థం చేసుకుంటారు. దేశం కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్న భావన వారిలో కలిగించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ సువర్ణ అవకాశాన్ని కల్పించిన సంస్కృతి ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు మరియు విద్య తో పాటు సేవ భావన కల్పించడమే కళాశాల యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కల్చరల్ ఇంఛార్జి అర్ ఎన్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ టీం విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎల్ వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 (మనం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎల్ వెంకటేశ్వర్లును వారి మిత్ర బృందం కొత్తగూడెంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి దశ



నుండి కూడా ఉద్యమాలు నిర్వహిస్తూ, ఉద్యమాల్లో చురకైన పాత్ర పోషించే వారని వారు కొనియాడారు. ఇంకా ఉన్నత పదవులు ఆరోదించాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను హరిజనులు, గిరిజనులు, నిమ్న జాతి వర్గాలందరూ కూడా ఉపయోగించుకోవాలని అన్నారు. తనను సన్మానించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లావుడియా శ్రీను, చౌహాన్,మంద హనుమంతు, నవతన్, సనుప రమేష్, నునవత్ గాంధీ, కిలారు యాకూబ్ పాషా కుమార్, లావుడియా దిలీప్ కుమార్, లావుడియా సాదు, లావుడియ నరేష్ చౌహన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్తగూడెం పివికే 5ఇంక్లైన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్ (పి అండ్ పి) వెంకటేశ్వర రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30 (మనం ప్రతినిధి) :** డైరెక్టర్ (పి అండ్ పి) జి.వెంకటేశ్వర రెడ్డి బుధవారం కొత్తగూడెం ఏరియాలోని పివికే.5ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ మైన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ ను ఉత్పత్తి గురించి అడిగి తెలుసుకున్నారు . కొత్తగూడెం



ఏరియాలో అత్యధిక గైర్హాజరవుతున్న ఉద్యోగులు పీవీకే వారే ఉండడం వలన వారికి తగిన కౌన్సిలింగ్ ను ఇప్పించి వారి యొక్క హాజరు శాతాన్ని పెంచవలసిందిగా ఆదేశించారు. మరియు మ్యాన్ రైడింగ్ సిస్టంను పరిశీలించి త్వరితగతిన మ్యాన్ రైడింగ్ సిస్టం పనులను పూర్తిచేయాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, పీవీకే.5 ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఫిట్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస్, రక్షణ అధికారి షాకీర్, సంక్షేమ అధికారి అజయ్ గారు, గేస్వెల్ ప్రాజెక్ట్ మేనేజర్ జిపి. రావు మరియు సర్వేర్ ఏం ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి ఎం.ఎస్.సి. జంతుశాస్త్రం లో ఉత్తమ ర్యాంక్

**ఖమ్మం, ఆగష్టు 30(మనం న్యూస్) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు బి.ఎస్.సి. చదువుతున్న విద్యార్థిని భూక్యా శ్రీ చందన పి. జి. జంతుశాస్త్రం విభాగం లో తెలంగాణా రాష్ట్రం నిర్వహించిన పోటీ పరీక్ష యందు 59 వ ర్యాంకు ను సాధించింది.



ఇందుకు గాను విద్యార్థిని ప్రోత్సహిస్తూ కళాశాల ప్రధానాచార్యులు డా. జి. పద్మావతి ప్రశంసించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి రాంకుమార్ విద్యార్థినిని సత్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం లో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ రాకేష్, కృష్ణవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు

**ఖమ్మం, ఆగష్టు 30(మనం న్యూస్) :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ప్రముఖ టీడీపీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు పరిటాల రవీంద్ర 65 వ జయంతి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి హరీష్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కర్ణాకర్, లీగల్ సేల్ రాష్ట్ర కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు తెలుగు యువత నున్న నవీన్, కూచిపూడి జై, నల్లమల రంజిత్, పృధ్వి, వెంకన్న, చింతనిప్పు నాగేశ్వరరావు, పాలడుగు కృష్ణప్రసాద్, బైరు అప్పారావు, కొల్లుపూర్ణ, జ్యోతిబస్, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కీంలలా? బీఆర్ఎస్ పథకాలా??

**సెప్టెంబర్ లో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు**
**మోడీ పాలనలో ప్రజలపై ధరలు, పన్నుల భారాలు**
**కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు మాత్రం రాయితీలు**
**ఆ రాయితీల భారం కూడా తిరిగి ప్రజలపైనే...!**
**సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ దాడులు**
**సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఆగ ష్టు 30(మనం బ్యూరో) :** ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికలకు ఆరు, మూడు నెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరితమని అన్నారు. ఈ పథకాలనైనా 'గులాబీ' పథకాలుగా కాకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందని అన్నారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు రాయితీలిస్తూ సామాన్యులపై భారాలు వేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబరు నెలలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. 2018లో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీ వడ్డీలకే సరిపోతుందన్నారు. వడ్డీలు చెల్లించకపోతే రుణమాఫీ వర్తించదని, కొత్త రుణాలు ఇవ్వమనడంతో రైతులు ప్రైవేట్ గా అప్పుచేసి వడ్డీలు చెల్లించారన్నారు. రెన్యువల్ అయినా కాకపోయినా కొర్రీలు పెట్టకుండా 2018 నవంబర్ 11 కు ముందు ఉన్న రుణాలన్నింటిని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 నుంచి ఆందోళనలకు పిలుపునిచ్చారు. 1 నుంచి 7 వరకు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, సెకండ్ ఏఎన్ఎంల క్రమబద్ధీకరణ, ఖాళీలకు తగినట్టుగా టీచర్ పోస్టుల భర్తీ తదితర సమస్యలపై ఆందోళనలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

**200 శాతం పెరిగిన ధరలు..**

9 ఏళ్ల మోడీ ప్రభుత్వ కాలంలో 50 శాతంగా ఉన్న ధరల పెరుగుదల 200 శాతానికి చేరిందని నున్నా నాగేశ్వరరావు అన్నారు. కిలో కందిపప్పు రూ.90 నుంచి రూ.170కి చేరిందని, నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ఇలా అన్నింటి ధరలు పెరిగాయన్నారు. రక్షాబంధన్ కానుక పేరుతో కేంద్రం రూ.200 గ్యాస్ ధరను తగ్గించిందని, అంతర్జాతీయంగా సహజ ముడి వనరుల ధరలు తగ్గిన దృష్ట్యా సిలిండర్ ధరను రూ. 400 తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ హయాంలో రూ. 15లక్షల కోట్ల భారం దేశ ప్రజలపై పడిందన్నారు. ధరల భారంతోనే ఇబ్బంది పడుతుంటే జిఎస్టి పేరుతో పన్నుల భారం వేస్తున్నారని తెలిపారు. పన్నులు, ధరల భారంతో దేశంలో పేదరికం పెరిగి 40 శాతం ప్రజానీకం పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడుతుందన్నారు. 57% మహిళలు, 67% పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు చెప్పారు. 67 ఏళ్లలో 14 మంది ప్రధానులు రూ.55.87 లక్షల కోట్ల అప్పులు చేస్తే మోడీ 9 ఏళ్లలో రూ. 100 లక్షల కోట్లు అప్పు చేసినట్లు వివరించారు. కార్పొరేట్, పెట్టుబడుదారుల రాయితీ కోసం చేసిన అప్పుల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. పెట్టుబడిదారులకు 10% పన్ను తగ్గించి, సామాన్యులపై 18% పన్ను భారం వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను బాహటంగానే ప్రైవేటీకరిస్తున్నట్లు మోడీ ప్రకటించడాన్ని బట్టి కార్పొరేట్ శక్తులకు ప్రధాని ఎంతలా కొమ్ము కాస్తున్నాడో అర్థం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీకి నిధుల కోత, సహజ సంపదను పెట్టుబడిదారులకు కట్టబెట్టడం, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల పై దాడులు, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు మోడీ హయాంలో అధికమయ్యాయని తెలిపారు. ప్రజాస్వామ్యం అమలు కాని దేశాల్లో ప్రపంచంలోనే 112 వ స్థానంలో మన దేశం ఉండటం గమనార్హం అన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ దాడులూ అధికమే...**

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల వివిధ అంశాలపై నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులతో దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. టీచర్ పోస్టులు పెంచాలని ఆందోళన చేసిన బీఎడ్ అభ్యర్థులపై, తమ పోస్టులను రెగ్యులరైజేషన్ చేయాలని నిరసన తెలిపిన ఆశా వర్కర్లపై ఒకేరోజు పోలీసులు అమానుషంగా వ్యవహరించడం దారుణం అన్నారు. రాష్ట్రంలో 20వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న కేవలం 6,500 పోస్టులను మాత్రమే భర్తీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ స్కీమ్ లుగా మారాయని ధ్వజమెత్తారు. దళితబంధు పథకంలో ఒక్కొక్క ఎమ్మెల్యే రూ 3 లక్షల వరకు లంచం తీసుకున్నట్లు స్వయంగా సీఎం ప్రకటించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలకు బదులుగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాటరీ సిస్టం ద్వారా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. రూ.లక్ష బీసీ పథకానికి జిల్లాలో 26,500 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 1500 మందికి చెక్కులు పంపిణీ చేశారని తెలిపారు. మైనార్టీలు 8,000 మంది దరఖాస్తు చేస్తే కేవలం 100 మందిని మాత్రమే ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత లోపిస్తుందని, అవి కేవలం బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెరుగుదలకు నిరసనగా సెప్టెంబర్ లో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు 2 నుంచి ప్రచారం ప్రారంభించి, 5న మండల కేంద్రాలు, 7న జిల్లా కేంద్రాల్లో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, నాగుల్ మీర, ఎంఏ జబ్బార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ అండ

**విడిజి–టూ నంబూరి మధు**



**వైరా టౌన్, ఆగష్టు 30(మనం న్యూస్) :** ఆర్థికంగా వెనుకబడి ఉన్నత చదువులు చదవాలి అనే ఆశయంతో, లక్ష్యంతో చదువుకునే విద్యార్థులకు లయన్స్ క్లబ్ వైరా, లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని లయన్స్ క్లబ్ వీడీజీ–టూ–నంబూరు మధుసూదన్ రావు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరాలోని వేద పాఠశాల యందు డాక్టర్ కాపాలోహితకు ఎమ్మెస్ గైనిక్ సీటు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే వివిధ సందర్భాల్లో పలువురు నిరుద్యోగ యువత క్లబ్ ద్వారా లబ్ధి పొంది ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని వారు తెలిపినారు. డాక్టర్. కాపాలోహితకు వేద పండితుల ఆశీర్వచనం అనంతరం లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వేద పాఠశాల గురువులకు శిష్య బృందానికి 7,000 విలువచేసే నూతన వస్త్రములు బహుకరణ చేసి,, ఖమ్మం కు చెందిన నిరుపేద యం.బి.బి.యస్. విద్యార్థిని నకిరికంటి లక్ష్మి ప్రియ కు హాస్టల్ ఖర్చుల నిమిత్తం వారి తండ్రి కృష్ణమూర్తి కి 5000 రూపాయలు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కాపా చంద్రకళ గార్ల దాతృత్వంతో అందజేయడమైనది. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు జీయంటి కోఆర్డినేటర్ యు. శ్యాం బాబు రీజన్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత కన్యదారి హనుమాయమ్మ, మచ్చ రామారావు, వజినేపల్లి చక్రవర్తి గ్రేట్ విజన్ బాధ్యులు జి. కిషన్ రాయ్, గోపి, చిన్న, శ్రీనివాసరావు ,వేద పాఠశాల విద్యార్థులు గురువులు తదితరులు పాల్గొనినారు.

## వేణుగోపాలస్వామిని దర్శించుకున్న మదన్ లాల్



**వైరా రూరల్, ఆగష్టు 30(మనం న్యూస్) :** వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ బుధవారం నెమలి లో శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులు బాణోత్ మదన్ లాల్ కు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గన్నవరం గ్రామానికి చెందిన వివాహ వేడుకల్లో పాల్గొన్నా వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ నూతన దంపతులైన శశిధర్ రెడ్డి లక్ష్మి లను ఆశీర్వదించారు.వైరా లో కామీశెట్టి కళ్యాణ మండపం లో జరిగిన వివాహ వేడుక లో పాల్గొన్నా మదన్ లాల్ నూతన దంపతులు ఆశీర్వాదించారు.

**పలువురుని పరామర్శించిన మదన్ లాల్**

దాచపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. గరికపాడు గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గరికపాడు సొసైటీ అధ్యక్షులు ఐయలూరి కృష్ణారెడ్డి ,గన్నవరం ఎంపిటిసి యర్రమల సౌజన్య,కౌన్సిలర్ చల్లాగోండ నాగేశ్వరరావు, మాదినేని దుర్గా ప్రసాద్, కోత్తా వెంకటేశ్వరరావు ,శివ, గుజ్జర్లపుడి దేవ రాజు,శీలం వెంకటరామిరెడ్డి శీలం కృష్ణారెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, చింతలపలి వెంకన్న, శీలం వెంకట కోటారెడ్డి, కోరే సత్యనారాయణ ,ఎస్కే నాగుల్ మీరా,కరుకొండ బోస్, మాజీ సర్పంచ్ కోరే వెంకటేశ్వర్లు ,మాతంగి వెంకటేశ్వరరావు,మాతంగి శ్రీనివాస్ రావు, పాల్గొన్నారు

## ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**వైరా రూరల్, ఆగష్టు 30(మనం న్యూస్) :** వైరా మండలం గొల్లనపాడు గ్రామం నందు పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి గోపాలమిత్ర అధ్వర్యంలో పశుగర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించారు. ఇందు 28 పశువుల గర్భకోశ వ్యాధులకు, 14 సాధారణ చికిత్సలు, 36 గేద దూడలకు నట్టలమందు తాగించారు. గోపాల్ మిత్ర సూపర్వైజర్ టి .లక్ష్మణాచారి, రెబ్బవరం (జే వి ఓ) బి. రామలింగస్వామి, గోపాల్ మిత్రులు షేక్ .సుభాని, షేక్ .ఖాసిం సాహెబ్ , వి. వెంకయ్య ,జి .నరేష్ షేక్ సమద్ మియా, ఈ. ప్రభాకర్ ,బి .కృష్ణ పాల్గొన్నారు.

## వొట్టే జానయ్య యాదయ్య పై దాడుల్ని ఆపండి
### పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ సేర్వో



**కూసుమంచి, ఆగస్టు 30 ( మనం న్యూస్ )** :బహుజన బిడ్డలపై ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తుందని, ఈ క్రమంలోనే సూర్యాపేట వొట్టే జానయ్య యాదవ్ పై పోలీసులు అక్రమంగా కేసులుపెట్టి నిర్బంధాలకు ,దాడులకు దిగుతున్నారని, దీన్ని ప్రతి ఒక్క బహుజనుడు ఖండించాలని బీఎస్పీ ,పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ,బచ్చలకూరి శ్రీకాంత్ స్వేరు పిలుపు .ఎలాంటి వివాదం లేని జిల్లా సహకార గిడ్డంగుల చైర్మన్ వొట్టే జానయ్య యాదవ్ పైన , ఆయన కుటుంబ సభ్యులపైనా కిడ్నప్ వంటి అక్రమ కేసుల్ని బనాయించి బెదిరింపులకు గురిచేస్తోందని, ఇది అన్యాయమన్నారు. ఆధిపత్య కుల పార్టీలు తమ గెలుపు కోసం బహుజనుల్ని భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు వేసుకోవాలని చూస్తోందని, దీన్ని ప్రతి ఒక్క బిసి, ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనారిటీ బిడ్డలు గుర్తించి రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ ఓట్లు కూడా రాకుండా చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బహుజనాల్లో చైతన్యం వచ్చిందని , పల్లెలకు పల్లెలు బహుజనులు ఏకమవుతున్నారని రానున్న ఎన్నికల్లో తప్పకుండా బి ఆర్ ఎస్ కి తగిన బుద్ది చెప్తారన్నారు.

## టీచర్ పోస్టులు భర్తీ చేయాలంటే లాఠీలతో కొడతారా
### అసెంబ్లీ లో ఇచ్చిన హామీ కూడా నిలబెట్టుకోరా?
### కెసిఆర్ సర్కార్ పై పిడిఎస్‌యు, పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు వెంకటేష్, రాకేష్ మండిపాటు



**ఖమ్మం, ఆగస్టు 30 (మనం న్యూస్) :** భావితరాలకు పాఠాలు చెప్పే టీచర్ అభ్యర్థులపై కేసీఆర్ ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తు పి. డి ఎస్. యూ పి.వై.యల్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంధాలయం నుండి మయూరి సెంటర్ వరకు పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ మరియు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పి. డి ఎస్. యూ పి.వై.యల్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు వెంకటేష్, రాకేష్ లు పాల్గోని మాట్లాడుతూ.. అసెంబ్లీలో కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం 13,086 టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తే లాఠీలతో కొడతారా అని వారు ప్రశ్నించారు. అసెంబ్లీ లో ఇచ్చిన హామీ కూడా నిలబెట్టుకోరా? అని వారిని నిలదీశారు, అసెంబ్లీ సాక్షిగా 13,500 లకు పైగా డీఎస్సీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సిఎం చెప్పారని, ఇప్పుడు 6612 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. దీంతో ఆందోళన చెందిన అభ్యర్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు లాఠీ చార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య మండిపడ్డారు . వెంటనే ఖాళీల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యూ నాయకులు కరుణ్, శ్రీకాంత్, లాల్ పాషా సాజిత్,నిరుద్యోగులు సతీష్,నారాయణ,రత్నాకర్, ఉష, అనూష, సంధ్య,తదితరులు పాల్గొన్నారు..

## అంగీ ఇస్త్రీ చేసిన కూసంపూడి మహేష్

**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 30 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలుపును కాంక్షిస్తూ పట్టణం లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆద్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, పట్టణ అధ్యక్షుడు రఫీ, పట్టణ కార్యదర్శి మల్లూరి అంకమరాజు ,టిఆర్ఎస్ నాయకులు వీరప్పనేని బాబి, బీసీ నాయకుడు మరికంటి శ్రీనులు పలు వార్డులలో పర్యటిస్తూ సత్తుపల్లి లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా రజకుల ఇస్త్రీ బండి వద్ద మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ,బి ఆర్ ఎస్ నాయకుడు వీరప్పనేని బాబీలు అంగీలను ఇస్త్రీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకుల విధులు చాలా కష్టమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో బీసీ బందు, ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు.



# కల్లూరులో పొంగులేటికి ఘన స్వాగతం
### కొండూరి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
### పొంగులేటిని సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి సంభాని



**కల్లూరు ఆగస్టు 30( మనం న్యూస్):** మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ గా నియమితులైన తర్వాత తన సొంత మండలం కల్లూరులోని అడుగుపెడుతున్న తరుణంలో పొంగులేటి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కొండూరి సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు ,అభిమానులు ఘన స్వాగతం పలికారు. మండలంలో కాంగ్రెస్ లో వర్గ విభేదాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ శ్రేణులంతా ఒక్కటిగా ఏకమై తమ పార్టీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా స్వాగతించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ,తెలంగాణ టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కల్లూరు మండలంలో హనుమతండా గ్రామం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీకి సంఘీభావం తెలుపుతూ పొంగిలేటిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కొండూరి ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ గా బయలుదేరి కల్లూరు ప్రధాన కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొంగిలేటి ప్రధాన అనుచరుడు కాటేపల్లి కిరణ్ తన అభిమాన నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొండూరు సుధాకర్ ను గజమాలతో సత్కరించారు. అనంతరం కల్లూరు నుండి చిన్నకోరుకొండి వరకు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. చిన్నకోరుకొండి గ్రామంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్, మట్టూరి జనార్ధన్, హనుమతండ సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, కస్తాల నరేందర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూసుమంచి శివాలయంలో చోరీ



**కూసుమంచి ,ఆగస్టు 30(మనం న్యూస్ ) :** ఖమ్మం జిల్లా కూసుమంచిలోని కాకతీయుల శివాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. ఆలయంలోని తాళాలు పగల కొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు హుండీని పగలగొట్టి నగదు చోరీ చేశారు. ఉదయాన్నే ఆలయాన్ని తెరిచేందుకు వచ్చిన అర్చకులు చూసి చోరి జరిగినట్టుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 25వేల నగదు అపహరణకు అయినట్లు భావిస్తున్నారు. చోరీ జరిగిన తీరు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఆలయ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### అంగనవాడి సమస్యలు పరిష్కరించకపోతే
# 11 నుండి నిరవధిక సమ్మె

### 200 మంది అంగన్వాడి వర్కర్లు సిఐటియు లో చేరిక
### సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఐక్యంగా పోరాడాలి
### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం



**కల్లూరు ఆగస్టు30 ( మనం న్యూస్):** అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ సమస్యల పరిష్కరించకపోతే సెప్టెంబర్ 11 నుండి నిరావధిక సమ్మె చేయనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక అంగన్వాడి కార్యాలయం ఆవరణలో అంగన్వాడి టీచర్స్ , హెల్పర్స్ యూనియన్ సమావేశం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి కల్లూరు ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న టీచర్స్ హెల్పర్స్ సుమారు 200 మంది సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు సమక్షంలో అనుబంధ యూనియన్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లో టిఆర్ఎస్ కె వి నుండి చేరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 70 వేల మంది అంగనవాడి వర్కర్ సల్ఫర్స్ పనిచేస్తున్నారని వారందరూ బలహీన వర్గాలకు చెందిన వారిని, చాలీచాలని జీతాలతో జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 40 సంవత్సరాలు పైగా అంగన్వాడి ప్రాజెక్టులో పనిచేస్తూ పేద ప్రజలు సేవలు అందిస్తున్న వారికి కనీస వేతనం కూడా ప్రభుత్వం ఇవ్వట్లేదని ఆరోపించారు. అంగన్వాడి టీచర్లను ఆయాలను ప్రభుత్వం నుండి కనీస వేతనం పెన్షన్ తదితర సౌకర్యాలు కూడా లేక ఉద్యోగానికి చట్ట భద్రత లేక తొందరపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పక్కనే ఉన్న తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడ ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని ,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో హెల్త్ కార్డులు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్, కేరళ ,అస్సాం తదితర రాష్ట్రాల్లో స్టేట్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పండగ బోనసులు తదితర సౌకర్యాలు కల్పించారు అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిట్యూ కూడా చెల్లిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అంగనవాడి వర్కర్లను టీచర్లుగా పేరు మార్చారు కానీ సమాన వేతనం ఇవ్వట్లేదని ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు కంటి తుడుపు చర్యగా రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు పెంచుతూ రిటైర్మెంట్ రోజు టీచర్లకు లక్ష రూపాయలు ఆయాలకు 50 వేల ఇస్తానని ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగులుగా గుర్తించాలని, సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 11 నుంచి చేపట్టే నిరవదిక సమ్మె జయప్రదం చేయాలని అందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు పై నమ్మకంతో చేరినందుకు అంగన్వాడి వర్కర్స్ కి హెల్పర్స్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ విఠల్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి రమ్య, కే సుధారాద, యూనియన్ జిల్లా నాయకులు నాగమణి, శ్రీదేవి, వేమిరెడ్డి శ్రీదేవి, వడ్డే ప్రభావతి , జి అంజలి, బి విజయలక్ష్మి, డి.లక్ష్మి, ఎం హేమలత, పాల్గొన్నారు.

## ఆలేటి వెంకట నరసమ్మ కు ఘనంగా నివాళులర్పించిన వైయస్సార్ తెలంగాణ పార్టీ శ్రేణులు



**తిరుమలాయపాలెం ఆగస్టు 30 (మనం న్యూస్0) :** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ. తిరుమలయపాలెం మండల ఉపాధ్యక్షులు ఆలేటి రాములు మాతృమూర్తి అయిన ఆలేటి వెంకన్న నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం మృతి వార్త తెలుసుకున్న తిరుమలాయపాలెం మండలం వైయస్సార్ పార్టీ మండల శ్రేణులు ఆమె భౌతికయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శికొత్త బాలాజీ గారు.ఖమ్మం జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు. బోడ పాల్ రాజు గారు. మరియు తిరుమల పాలెం మండల అధ్యక్షులు. వాలూరి సత్యనారాయణ. తిరుమలాయపాలెం మండల మహిళా అధ్యక్షురాలు. ముదిరాజు లక్ష్మి మరియు గడ్డం కృష్ణ. మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేసినారు

## ఎన్టిఆర్ 100 రూపాయల స్మారక నాణాన్ని కొనుగోలు చేసిన సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 30 ( మనం న్యూస్ ) :**మకుటం లెని మహారాజు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం విడుదల చేసిన 100 రూపాయల స్మారక నాణాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు వెంకట వీరయ్య కోనుగోలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది మూర్ము విడుదల చేసిన నాణేలను విక్రయాల జరపగా కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. తెలుగు చలనచిత్ర చిత్ర సీమ ద్వారా కోట్లాది తెలుగు వారి హృదయాలకు చేరువైన ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా, ప్రత్యేక సందర్భాలకు గుర్తుగా ఆర్బిఐ ఎన్టీఆర్ శతజయంతికి ఎన్టీఆర్ చిత్రంతో రూ 100 నాణేలను విడుదల చేయడం వారికి కల్పించిన అరుదైన గౌరవం అన్నారు.

## కేసీఆర్, కందాళ చిత్రపటానికి పాలాభిషేకం



**నేలకొండపల్లి, ఆగస్టు 30(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం 125 ల కోట్ల రూపాయలు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్ గారికి నిధులు మంజూరు కోసం కృషి చేసిన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గారి చిత్ర పటాలకు నేలకొండపల్లి మండల కేంద్రం లో ఆఖిల నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.పిలిస్తే పలికే ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారని నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్న ఏకైక నాయకులు మన ఎమ్మెల్యే గారని వారన్నారు.మరోసారి కారు గుర్తు పై ఓటేసి ఉపేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆఖిల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ గృహలక్ష్మి ఔపథకాన్ని అమలు చేయాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కువూర్




**భద్రాచలం, ఆగస్టు 30 (మనం న్యూస్):** భద్రాచలం మండలంలో అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, అదేవిధంగా దరఖాస్తు చేసుకున్న చేతివృత్తుదారులందరికీ బీసీ బందు పథకం అమలు చేయాలని కేవలం తూతూ మంత్రంగా సర్వే జరిపి రాజకీయ జోక్యంతో కొద్ది మందిని ఎంపిక చేస్తే మిగతా ప్రజలు అన్యాయం అవుతున్నారని, కాబట్టి ప్రభుత్వ పథకాల్లో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన అందరికీ అమలు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు..బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా అందాలంటే ప్రజలు పోరాటాలుకు సిద్ధం కావాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బల్ల సాయికుమార్. మారెడ్డి శివాజీ .చాడ శోభన్ బాబు .కల్లూరి శ్రీరాములు. అయినాల రామకృష్ణ .తదితరులు పాల్గొన్నారు..

# ఎక్కడ చూసినా చెత్త చెదారం

## వ్యాధులు బారిన పడుతున్న ప్రజలు



**బూర్గంపహాడ్, ఆగస్టు 30 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. మండలంలో కొన్ని పంచాయతీల్లో పారిశుధ్యం పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు ...తెలంగాణ రాష్ట్ర నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ప్రతి పల్లెలు పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. గ్రామాల్లో పారిశుధ్యం, మొక్కల పెంపకం, విధి దీపాల నిర్వహణ, పన్నులు ఇతర ఆదాయాల సేకరణ గ్రామ పంచాయితీల ప్రధాన బాధ్యత. కొన్ని గ్రామాల్లో మాత్రం పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు అస్తవ్యస్తంగా తయారైంది. మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీ సర్పంచులు నూతన పంచాయతీరాజ్ చట్టానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నారు...అసలే వర్షాకాలం కావడంతో అనేక రోగాల బారిన పడుతున్నారు. మండలంలోని టేకుల చెరువు నకిరి పేట, ముసలమడుగు ,మొరంపల్లి బంజర, సోంపల్లి, అంజనాపురం , కొన్నిపంచాయతీలోని బ్లీచింగ్ దోమల మందు దోమలకు పొగ వేయడమే మర్చిపోయారని గుసగుస లాడుతున్నట్లు సమాచారంపల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారింది.చినుకు రాలితే రోడ్లు చిత్తవుతున్నాయి. మురుగు నీళ్లతో గ్రామాలు కన్నీళ్లు పెడుతున్నాయి.ప్రజా ప్రతినిధుల పర్యటనలప్పుడు గుప్పెడు బ్లీచింగ్ చల్లి గుడ్ అనిపించుకుంటున్నారు. ఏటా కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్న పల్లె రాత మారడం లేదు అదే వ్యథ.. అవే సమస్యలు. గ్రామాల్లో వర్షాకాలం రాకముందే పారిశుద్ధ్య పనులు ప్రారంభించాల్సి ఉంది. డ్రైనేజీల్లో పూడికతీత, నీటినిల్వ కుంటల్లో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్, దోమల మందు పిచికారి వంటి పనులు చేపట్టాలి.అయితే నిధులు లేవనే సాకుతో అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.ఇప్పుడైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పరిష్కార మార్గం చూపాలనికోరుతున్నారు..కావున అధికారులు అన్ని పంచాయతీల్లో పారిశుధ్యం పనులు జరిగేటట్లుగా చూసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## రెడ్డిమల్ల పార్థివదేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు





**దమ్మపేట, ఆగష్టు 30(మనం న్యూస్) :** మండలంలోని పట్వారి గూడెం గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంక టేశ్వరరావు గుండె పోటుతో మరణించారు. వారి స్వగ్రామం దమ్మపేట మండలం పట్వారి గూడెం గ్రామంలో వారి పార్థివదేహానికి పలువురు నేతలు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, రెడ్డి మల్ల చిట్టి నాయన వాసంశ్రీను ,అత్తులూరి వెంకట రామారావు తదితర మండల నాయకులు పాల్గొన్నారు...

## భౌతిక శాస్త్ర అధ్యాపకుడు కి డాక్టరేట్




**భద్రాచలం,ఆగస్టు 30( మనం న్యూస్) :** సానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భౌతిక శాస్త్ర అధ్యా పకుడు బి.వెంకటేశ్వర రావు బుధవారం హర్యానా రాష్ట్రంలో నీలం యూని వర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ది డెవలప్మెంట్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ సర్టెన్ క్రిస్టల్స్ అనే అంశం పై భౌతిక శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ యస్ పాల్ పర్యవేక్షణలో వెంకటేశ్వరరావు పరిశోధన పూర్తి చేశారు. ఈ అభినందన సభకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డి. భద్రయ్యగారు,అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## లష్కర్ల నియామకం

**అశ్వాపురం, ఆగస్టు 30 (మనం న్యూస్) :** కాకతీయుల కాలంనాటి మన తుమ్మలచెరువు కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పినపాక మండలం నకు చెందినటువంటి ఇద్దరు వీఆర్ఏలని బోడ వెంకటేశ్వర్లు పంట గాని సర్వేశ్వరరావు అను ఇద్దరూ లష్కర్ లని నియమించడం జరిగినది. లష్కర్లను నియమించినందుకు తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల తరపున మొండి కుంట గ్రామపంచాయతీ తరపున అభినందనలు తెలియజేస్తూ ఆయకట్టు రైతులు అందరూ వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**ఆళ్లపల్లి, ఆగస్టు 30 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని మర్కోడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు కొమరం వెంకటేష్ భార్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దశదిన కర్మలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మార్కోడు గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి చిరంజీవి, సుతరి కృష్ణ కొమరం చంద్రం, పాల్గొన్నారు.

## వట్టె జానయ్యపై పెట్టిన ఔకేసులు ఎత్తివేయాలి

### బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవి రమణ

**బూర్గంపహాడ్, ఆగస్టు 30 (మనం న్యూస్):** ఛలో సూర్యాపేట ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మంత్రి జగదీశ్వర్ రెడ్డి రౌడియిజానికి భయపడేది లేదని ఆయన రాజకీయ జీవితానికి చరమగీతం పాడే రోజు అతిదగ్గరలో ఉందని హితవు పలికారు. ఈ అక్రమ అరెస్టుల వల్ల ఆత్మగౌరవ ఉద్యమాలను ఆపలేరన్నారు. బహుజన రాజ్య స్థాపనకు అకుంటిత దీక్షతో నిరంతరం ప్రజాక్షేత్రంలో పనిచేస్తామని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**భద్రాచలం,ఆగస్టు 30(మనం న్యూస్):** రాబోయే శాసనసభ ఎన్నికలు-2023 కొరకు ఆగస్టు 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన జారీ జరిగిందని,ఈనెల 26, 27 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని, 110- పినపాక (ఎస్టి) నియోజకవర్గం మరియు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.



కావున సంబంధిత పినపాక నియోజకవర్గం ఓటర్లకు తెలియజేయునది ఏమనగా, ఓటరు నమోదు గురించి లేదా ఎన్నికలకు సంబంధించిన విషయాలపై సహాయం కొరకు మీ పరిధిలోని బూతు లెవెల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ) లను సంప్రదించి మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.దీనికి తోడు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో ఓటర్ సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,సదరు పినపాక నియోజకవర్గం ఓటర్లు 08743- 232 244 నెంబర్ కు ఫోన్ ద్వారా కార్యాలయ పని వేళల్లో సంప్రదించగలరని ఆయన కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే చర్యలు

**భద్రాచలం,ఆగస్టు 30( మనం న్యూస్):** భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు..ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 30 మంది వాహనదారులకు బుధవారం స్థానిక భద్రాచలం ట్రాఫిక్ పోలీస్టేషన్ లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ తాగి వాహనాలు తీసేటప్పుడు వాహనదారులు వారి యొక్క కుటుంబసభ్యుల గురించి ఒక్కసారి ఆలోచించాలని,ఏదైనా ప్రమాదం జరిగి ఇబ్బంది పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆయన కౌన్సెలింగ్ ద్వారా వాహనదారులకు తెలిపారు.మళ్లీ ఇదే విధంగా తాగి వాహనాలు నడిపి దొరికినట్లు అయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు.పట్టణం లోని వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఇక నుండి ప్రతి రోజు భద్రాచలం పట్టణంలో ఏదో ఒక ప్రదేశంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా చేయాలి

## ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ పర్సా రాంబాబు

## బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు అవగాహన

**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 30(మనం న్యూస్ ):** రాష్ట్రంలో ఎన్నికల జాతర సమీపిస్తున్న తరుణంలో అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ మండలాల పరిధిలోని సుమారు ముప్పై ఐదు మంది బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సు కార్యక్రమం ను సెక్టర్ ఆఫీసర్స్ సమక్షంలో బుధవారం నిర్వహించారు.ఎన్నికల పర్యవేక్షణ అశ్వారావుపేట నియోజకవర్గం అధికారి పర్సా రాంబాబు సమావేశంలో మాట్లాడుతూ... సెప్టెంబర్ 2 వ 3 వ తేదీలలో నిర్వహించబోయే స్పెషల్ క్యాంపెయిన్ ప్రోగ్రాంలో బూత్ లెవెల్ ఆఫీసర్(బిఎల్ఓ) లు విధిగా పాల్గొనాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్లు నమోదు ప్రక్రియ చనిపోయిన వారి ఓట్లు తొలగింపులో పొరపాటులకు తావు లేకుండా పారదర్శకంగా చేయాలని సూచనలు చేశారు.ఈవీఎం పై అవగాహన కై నిర్వహించనున్న ఈవీఎం మొబైల్ డిమాన్స్ట్రేషన్ ప్రోగ్రాంలో సెంటర్లు వద్ద ఈవీఎం మిషన్ ద్వారా ఓటింగ్ విధానం పై ఓటర్లకు అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు ఆదేశించారు.కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి ఎంపిడిఓ అన్నపూర్ణ తహశీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్,చంద్రుగొండ తహసిల్దార్ షదీయా సుల్తానా,అన్నపురెడ్డిపల్లి ఎంపీఓ షబ్నా, చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి మండలాల బిఎల్వోలు ఉన్నారు.





# బొలెరో వాహనం బోలా

## మద్యం మత్తులో వాహనం నడిపిన డ్రైవర్

**ఆళ్లపల్లి , ఆగష్టు 30 (మనం న్యూస్):** అనంతోగు, కాచినపల్లి రహదారి మధ్యలో బొలెరో వాహనం బోల్తా కొట్టిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన బొలెరో వాహనం కాలేశ్వరం పరిసర ప్రాంతాల్లోని ఓ గ్రామంలోనీ చెరువులో చేప పిల్లలను వదిలి తిరిగి వారి స్వగ్రహమైన ఏలూరు జిల్లా కైకలూరు గ్రామానికి పాస్తా మీదుగా వెళ్తున్న క్రమంలో ఆళ్లపల్లి మండలం అనంతోగు కాచినపల్లి రహదారి మధ్యలో డ్రైవర్ మద్యం మత్తులో లారీ నడిపాడు. దీంతో లారీ బోల్తా కొట్టడంతో డ్రైవర్ కి తీవ్ర గాయాలు కాగా పక్కన ఉన్న గ్యాస్ ఆపరేటర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అటుగా వెళుతున్న వాహనదారులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా గాయపడ్డ వారిని ఆళ్లపల్లి పి హెచ్ సికి తరలించారు.

# సింగరేణి కార్మికులకు 11వ వేజ్ బోర్డు అరియర్స్ ను వెంటనే చెల్లించాలి

## - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 30 (మనంప్రతినిధి):** బుధవారం శేషగిరి భవన్ లో జరిగిన యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ ఆఫీసు బేరర్లు మరియు పిట్ కార్యదర్శుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్ మాట్లాడుతూ, 11వ వేజ్ బోర్డు బాపతు 23 నెలల అరియర్స్ ను కోల్ ఇండియా లో మరియు సింగరేణిలో చెల్లించాలని సూచిస్తూ సర్క్యులర్ జారీచేసినప్పటికి సింగరేణి యాజమాన్యంలో ఎలాంటి స్పందన లేకపోవడంపట్ల వారు తప్పు పట్టారు. కోల్ ఇండియా లో అట్టి 23 నెలల అరియర్స్ ను సెప్టెంబర్ 1న చెల్లించుటకు ఏర్పాట్లు చేస్తున్నారని కానీ సింగరేణి యాజమాన్యం మాత్రం ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ, ఎలాంటి చర్యలు గైకొనడంలేదని, దానికి కారణాలు తెలియజేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కష్టార్జితాన్ని అప్పనంగా ఇతరులకు బదలైంచుటలో చూపిన శ్రద్ధ కార్మికులపై లేకపోవడంపట్ల వారు తప్పు పట్టారు. సింగరేణి కార్మికులు ఈ అరియర్స్ మొత్తాన్ని వొకే సారి పొందినచో, వాటిని సద్వినియోగం చేసుకొనే అవకాశం ఉందని, కావున సింగరేణి యాజమాన్యం కూడా కోల్ ఇండియా లో మాదిరిగా 23 నెలల అరియర్స్ ను సెప్టెంబర్ లో చెల్లించే ఆగష్టు జీతంతో కలిపి చెల్లించాలని, లేని యెడల సింగరేణి వ్యాప్తంగా ఆందోళనకు ఉపక్రమిస్తామని శేషయ్య మరియు వెంకట్ సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, సహాయ కార్యదర్శి ఎస్. రాము, టి. నాగయ్య, పి.వి. సుబ్బరావు. సుధీర్, రంశంకర్, రవీందర్, ఏం. శ్రీనివాస రావు పాల్గొన్నారు.



# జనరిక్ మెడికల్ షాపును ప్రారంభించిన పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 30 (మనం ప్రతినిధి) :** అందుబాటు ధరల్లో ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని, ప్రజల మన్ననలు పొందుతూ వ్యాపార రంగంలో మరింత వృద్ధి సాధించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాల్వంచ కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు, దంతలబోర ఎస్సీ కాలనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం లేపాక్షి హోటల్ రోడ్డులో సీతారామ జనరిక్ మందుల షాప్ ఓపెనింగ్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో- చైర్మన్ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీతారామ జనరిక్ మెడికల్ షాప్ ప్రజల మన్ననలు పొందుతూ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అందరికీ అందుబాటు ధరల్లో ఉండే జనరిక్ మందుల షాపును ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. 50 నుంచి 70 శాతం వరకు తక్కువ ధరకు అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. బి.పి, షుగర్, గుండెకు సంబందించిన రోగులకు అదనపు భారం కాకుండా తక్కువ ధరలకు లభించడం గొప్ప విషయమన్నారు. జనరిక్ మెడికల్ ను కేంద్ర ప్రభుత్వం కూడా మరింత ప్రోత్సాహించి ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ నాగ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలగ రావు, జిల్లా నాయకులు ఆళ్ల మురళి, కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కొమ్ము వెంకట రమణారావు, నార్లపాటి దివాకర్, గద్దల రమేష్, గద్దల ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిమినల్ కాంపౌండ్ కేసులు ఇ-పెట్టి కేసులను పరిష్కరించుకోండి

## -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

## - బుధవారం కొత్తగూడెం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 30 (మనం ప్రతినిధి):** సెప్టెంబర్ 2వ తారీకు శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ప్రి (ముందస్తు) లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ లో ఉన్న రాజీపడదగిన క్రిమినల్ కేసులు, ఇ-పెట్టి చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగ పరిష్కరించుకోవాలని పోలీసు అధికారులకు న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పివిడి లక్ష్మి, రావి విజయ కుమార్, ఏ పి పి విశ్వశాంతి ,కొత్తగూడెం వన్ టౌన్ ,టూ టౌన్ ,3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,పాల్వంచ రూరల్, పాల్వంచ టౌన్, సుజాతనగర్, చంద్రుగొండ లక్ష్మీదేవి పల్లి చుంచుపల్లి, జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్లు, న్యాయవాది మెండు రాజమల్లు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది,కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానం..

## ఎంఈఓ వీరస్వామి

**కరకగూడెం, ఆగస్టు 30 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని కస్తూర్బా బాలికా విద్యాలయం నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్, స్వీపర్ కం స్కావెంజర్ పోస్టులకు అర్హత కలిగిన నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ వీరస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు కరకగూడెం మండలానికి చెందిన స్థానిక మహిళలై ఉండాలి, 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి తదితర అర్హతలు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ 4.9.2023 సాయంత్రం 5 గంటల లోపు కరకగూడెం మండల వనరుల కేంద్రం నందు అందజేయాలని తెలిపారు.

# బిఎల్ఓ సూపర్వైజర్లు ఎన్నికల విధానంపై అవగాహన పొందాలి...



**మహబూబాబాద్, ఆగస్టు 30(మనం ప్రతినిధి):** బి ఎల్ వో లుగా వివిధ శాఖల నుండి నియమింపబడిన వారు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశం మందిరంలో బిఎల్ఓ ల పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సందర్శించినట్లుగా ఫోటోలు పంపించాలన్నారు.పోలింగ్ కేంద్రాల వారీగా తొలగింపులు చేర్పులపై పూర్తి అవగాహన పొందాలన్నారు. 18 సంవత్సరాల యువ ఓటర్లను గుర్తించాలన్నారు పోలింగ్ కేంద్రం పరిధిలో 250 కుటుంబాలు ఉంటాయని ఒక్కొక్క ఇంటిలో సుమారు నాలుగు నుండి ఆరు ఓట్లు ఉండే అవకాశం ఉందన్నారు.దివ్యాంగుల ఓటర్ల ను గుర్తించి మార్కింగ్ చేసుకోవాలన్నారు పోలింగ్ కేంద్రాలకు రాలేని వారిని గుర్తించాలన్నారు అదేవిధంగా 80 సంవత్సరములు పైబడిన వారిని కూడా గుర్తించాలన్నారు మృతి చెందిన వారికి మరణ ధ్రువీకరణ పత్రం ప్రాతిపదిక కాదని తెలియజేశారు.ఎంపీడీవోలు ఎలక్ట్రోలతో ఎటువంటి సంబంధం లేదని ప్రతి పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పరిశీలిస్తూ లేని వాటిని గుర్తించి భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఓటు హక్కు పై చేపట్టే ప్రచారంలో భాగస్వాములు కావాలని విస్తృత ప్రచారం కొరకు పాటుపడాలన్నారు స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు ఓటు హక్కు వినియోగించుకునేలా ఆవశ్యకతను తెలియజేప్పాలన్నారు.స్వీ ప్ అధికారులు జిల్లాలో కళాశాలలో ఎంపిక చేసుకొని కార్యక్రమాలను రూపొందించుకొని అమలు పరచాలని 18 సంవత్సరాల వారిని గుర్తించి ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు నరసింహారావు డిపిఓ నర్మద ఎంపీడీవోలు తాసిల్దార్లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పొందుతన్న భార్యాభర్త లలో ఎవరు చనిపోయినా

# మరికరికి పెన్షన్ వర్తింప చేయాలిః కలెక్టర్



**మహబూబాబాద్ ఆగస్టు 30(మనం ప్రతినిధి):**–వృద్ధాప్య పెన్షను పొందుతున్న భార్య భర్తలలో ఎవరు చనిపోయినా భాగస్వాములుగా ఉన్న మరొకరికి వెంటనే పెన్షన్ వర్తింపచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ సమావేశం మందిరంలో పెన్షన్ల మంజూరు పై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జిల్లాలో ఒక లక్ష 11 వేల 742 పెన్షన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. వీటిల్లో 86 శాతమే పంపిణీ జరుగుతున్నందున మిగతా 14 శాతం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.వృద్ధాప్య పెన్షను పొందుతున్న భార్య భర్తలలో ఎవరు చనిపోయినా భాగస్వాములుగా ఉన్న మరొకరికి తక్షణమే పెన్షన్ వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా లో ఆ్క పెన్షన్ లు పొందుతూ భర్తలను కోల్పోయిన వారు 452 మంది ఉన్నారన్నారు వారందరికీ పరిశీలన జరిపి అర్హత మేరకు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సదరం స్లాట్ బుకింగ్ తీరును సమీక్షిస్తూ ప్రతి నెలలో నాలుగు సార్లు స్లాట్ బుకింగ్ నిర్వహిస్తున్నామని ప్రతి బుధవారం స్లాట్ బుకింగ్ ఉంటుందని రెన్యువల్స్ ఫ్రెషర్స్ వేరువేరుగా నమోదు చేస్తున్నామని అధికారులు కలెక్టర్ కు వివరించగా సాధ్యమైనంత వరకు స్లాట్స్ పెంచడం కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి స్లాట్ బుకింగ్ అధికారులు డాక్టర్లు పెన్షన్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మహిళల అభివృద్ధి సాధ్యం

**– తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**– నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు, ఆగస్టు 30( మనం న్యూస్):**కాంగ్రెస్ పార్టీతోనే తండాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల ఉపాధ్యక్షురాలు శీలం హరిత ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలు వార్డుల నుండి రాంపల్లి రజిత,చెరుకు సోమలక్ష్మి, బొంత భాగ్యమా, లక్ష్మి, రామ నర్సమ్మ, సరోజన, పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు మరింత సేవలు అందించడం కోసమే అమెరికా విలాసవంతమైన జీవితాన్ని వదిలి వచ్చానని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మంత్రి ఎర్రబెల్లిని పాలకుర్తి నుండి సాగ పంపెందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయినప్పటికీ నేటి వరకు గ్రామాలలో వైద్య విద్య రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తలంపుతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు తెలంగాణ పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాటలను ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి,మండల అధ్యక్షులు జక్కుల రాం రెడ్డి కమిటీ కోఆర్డినేటర్లు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాందాడి, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,నాయకులు చిత్తలూరు శ్రీనివాస్, బిక్షం గౌడ్ , అశోక్ రెడ్డి, మేకల కుమార్,రవి నాయక్, నరేందర్ రెడ్డి,యాకూబ్ రెడ్డి,జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ తో వ్యక్తి మృతి



**తొర్రూర్ , ఆగస్టు30( మనం న్యూస్):**తొర్రూరు మండలం లోని టీక్య తండ గ్రామ పంచాయతీ జగ్నా తండాకు చెందిన జాటోతు శంకర్ వ్యవసాయ పనులకు వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

# ఎస్సీ కార్పొరేషన్ చెక్కు అందజేత



**మరిపెడ, ఆగస్టు 30(మనం న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మరిపెడ ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ శారద రవీందర్ తో కలిసి మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన బందు శోభకు ఎస్సీ కార్పొరేషన్ (2018–19) నుంచి మంజూరైన రూ.35వేల చెక్కును బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ధన్సింగ్, సూపరింటెండెంట్ శేషయనం, ఎంపీటీసి సభ్యులు రంజిత, సర్పంచ్ బిక్కు రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల పాఠశాలలో వృక్షాబంధనం



**దంతాలపల్లి, ఆగస్టు31(మనం న్యూస్):** దాట్ల ఉన్నత పాఠశాల బుధవారం విద్యార్థులు రక్షాబంధన్ పండుగలో భాగంగా పాఠశాలల్లోని విద్యార్థులు రాఖీలు కట్టుకుంటూ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. అలాగే పాఠశాల ఆవరణలోని చెట్లకు రాఖీలు కడుతూ వృక్షభందనాన్ని కూడా జరిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సంజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు శైనాజ బేగం, రమేష్, మంజుశ్రీ, ప్రేమ్ కుమార్, మాధవి, రిషిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ పున ప్రతిష్టకు ప్రతి ఒక్కరూ రావాలి



**పెద్దవంగర, ఆగస్టు 30(మనం న్యూస్):** ఆదికావ్యం రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షిపుట్టిన ఊరుగా ప్రసిద్ధి చెందిన వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరూ రావాలని బిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు, బుధవారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లితో పాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు కరపత్రాలను పంచుతూ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి నాలుగో తేదీ వరకు జరిగే అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుందని, నాలుగో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారు మంగళ శాసనములతో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుందని, ఈ మహత్తర కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, ఊషయ్య, సుభాష్, వెంకటేశ్వర్లు, శ్రీను, నవీన్, యాదగిరి, మహిళా సంఘం సిఏ లు కామరతి, నిర్మల, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

**తొర్రూరు, ఆగస్టు 30 (మనం న్యూస్):** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు దిడ్డి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర్లు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి పేరిట కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ప్రతినిధులు సందర్శించారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ....విద్యార్థులకు చదవడం , రాయడం వచ్చేలా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి, వారి భవితకు బాటలు వేయడానికి ఉన్నతి కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గుగులోతు రాము, హెచ్ఎం బీవీ రావు, ఉపాధ్యాయులు సుధాకరాచారి, దామోదర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.